



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

సోమవారం 22 డిసెంబర్ 2025 పేజీలు 9



60 ఫీట్ల రోడ్డు ఆక్రమించి నిర్మాణం

# ధర్జాగా 'శ్రీ రక్ష' అక్రమ నిర్మాణం..!

- నిబంధనలకు విరుద్ధంగా 5 అంతస్తుల 'శ్రీరక్ష' సిటి స్క్వేర్' అపార్ట్‌మెంట్..?
- 60 ఫీట్ల రోడ్డు ఆక్రమణ..? సెట్‌బ్యాక్ ఉల్లంఘన..!
- బట్టబయలైన శ్రీరక్షా ఆక్రమణలు
- రోడ్డు కబ్జా వల్ల భవిష్యత్తులో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు
- మాస్టర్‌ప్లాన్ నిబంధనలు ఉల్లంఘన
- నిర్మాణదారులపై మండిపడుతున్న స్థానికులు
- మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్

వికారాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 21)ః వికారాబాద్ మునిసి పాలిటీ వికారాబాద్ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 16లో ఎకరన్నర విస్తీర్ణంలో "శ్రీ రక్షా కన్స్ట్రక్షన్" సంస్థ నిర్మిస్తున్న ఐదు అంతస్తుల అపార్ట్మెంట్ తీవ్ర వివాదాస్పదంగా మారుతుంది. ఈ శ్రీరక్ష కన్‌స్ట్రక్షన్ సంస్థ అక్రమాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఈ నిర్మాణం మున్సిపల్ బిల్డింగ్ పర్మిషన్ నిబంధనలు, సెట్‌బ్యాక్ నియమాలు, ఫైర్ సేఫ్టీ షరతులు ఏవీ పాటించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.ముఖ్యంగా అపార్ట్మెంట్ ముందు ఉన్న 60 ఫీట్ల వెడల్పు రహదారిని ఆక్రమించి నిర్మాణం చేపట్టారని ఈ ఆక్రమణతో మున్ముందు ప్రజల రాకపోకలకు తీవ్ర ఆటంకంగా కలిగే అవకాశాలు ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అపార్ట్‌మెంట్ నిర్మాణానికి అనుమతులు తీసుకున్న ప్రకారం అపార్ట్‌మెంట్ ముందు ఉన్న 60 ఫీట్ల రోడ్డు నుండి 3 మీటర్లు సెట్‌బ్యాక్ స్థలం వదిలేసిన తర్వాతనే నిర్మాణం చేయాల్సి ఉంటుంది. కాని ఇక్కడ సెట్‌బ్యాక్

మిగతా 2లో


శ్రీరక్ష 5 అంతస్తుల అపార్ట్‌మెంట్

# గాంధీజీ పేరు పలకడం ఇష్టం లేకనే కుట్ర

- పిరికి తనంతో మోదీ పనికిరాని ప్రయత్నాలు
- జాతి పిత స్థానం ఎన్నటికీ మారదు
- 12 ఏళ్లు శ్రీరాముడి పేరుతో మోసం చేశాడు
- తప్పుడు కేసులు పెట్టి సోనియాను ఇబ్బంది పెట్టాడు
- రాజ్యాంగాన్ని సమూలంగా మార్చే ప్రయత్నం చేస్తున్నాడు
- కాంగ్రెస్ చేస్తున్న సత్యాగ్రహం బీజేపీకి కనువిప్పుకావాలి
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 21) : గాంధీజీ పేరు పలకడం ఇష్టం లేకనే మోదీ కుట్ర పన్నుతున్నాడని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. జాతీయ ఉపాధిహామి పథకంలో మహాత్మాగాంధీ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ ఆదివారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఆజీజ్‌నగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ధర్నా చేపట్టింది. గాంధీజీ, రాజీవ్‌గాంధీ విగ్రహాలకు పూల మాలలు సమర్పించిన అనంతరం వీజీబీ రామ్‌జి వద్దు-గాంధీజీ ముద్దు అనే నినాదంతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. మోదీ పిరికి తనంతో పనికిరాని ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. జాతీ పిత స్థానం ఎన్నటికీ మారదన్నారు. 12 ఏళ్లు శ్రీరాముడి పేరుతో మోసం చేశాడని విమర్శించారు. తప్పుడి కేసులు పెట్టి పదేళ్లు సోనియమ్మను ఇబ్బందులు పెట్టారని తెలిపారు. రాజ్యాంగాన్ని సమూలంగా మార్చే ప్రయత్నం చేస్తున్నాడని, దేశ ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ చేస్తున్న సత్యాగ్రహం మోదీకి కనువిప్పు కలగాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకంలో గాంధీజీ పేరును తొలగించడం హేయమైన చర్య అని, ప్రతి ఒక్కరు ఖండించాలని తెలిపారు. ఖర్గే నేతృత్వంలో రాహుల్ గాంధీ పాద యాత్ర చేపట్టి ప్రజల కష్టాలు తెలుసుకున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తే.. బీజేపీ దాన్ని తొక్కిపెట్టిందని ఆరోపించారు. రాష్ట్రంలో 70 శాతం సర్పంచ్ స్థానాలు గెలుపొందటం జరిగిందన్నారు. బీజేపీ సర్కార్

మిగతా 2లో





## విపత్తులపై మాక్ ఎక్సర్ సైజ్ నిర్వహణ

### జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 21) : ఈనెల 22న జిల్లాలో ప్రయోగాత్మకంగా నిర్వహిస్తున్న మాక్ ఎక్సర్‌సైజ్‌ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. ప్రకృతి విపత్తులు, పరిశ్రమల్లో అగ్రి ప్రమాదాలు సంబవించిన సమయంలో చేపట్టాల్సిన తక్షణ చర్యలపై ఆయన ఆదివారం అధికారులతో సమీక్షించారు. నందిగామ మండలం మేకగూడలోని నాట్కో పరిశ్రమ ఆవరణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. విపత్తులు, వరదలు, ఊహించని తీరులో ప్రమాదాలు జరిగిన సమయంలో ఎలా స్పందించాలని, ఆస్థి, ప్రాణ నష్టం నివారించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశాలపై ఈ మాక్ ఎక్సర్‌సైజ్ ద్వారా ప్రయోగాత్మకంగా అవగాహన కలుగుతుందన్నారు. విపత్తులపై సమాచార సేకరణ, తక్షణమే స్పందించేందుకు కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ 040-23237416, 9849906949 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.


# ధర్జాగా 'శ్రీరక్ష' అక్రమ నిర్మాణం..!



రోడ్డు మధ్యలో ఫ్లెక్సీ, ఇటుకలు, కన్‌స్ట్రక్షన్ మెటీరియల్




మాస్టర్‌ప్లాన్‌లో స్పష్టంగా అపార్ట్‌మెంట్ ముందు 60 ఫీట్ల రోడ్డు




భవన నిర్మాణ అనుమతి కోసం సమర్పించిన అపార్ట్‌మెంట్ రూపకల్పన ప్లాన్

**మొదటిపేజీ తరువాయి...**

వదలకపోవడమే కాకుండా 60 ఫీట్ల రోడ్డును కూడా ఆక్రమించి అపార్ట్‌మెంట్ నిర్మాణం కొనసాగిస్తున్నారని పలువురు మండిపడుతున్నారు. అంతేకాకుండా అపార్ట్‌మెంట్ చుట్టు కూడా సెట్ బ్యాక్ వదలాల్సిన స్థలంలో నిర్మాణాలు కొనసాగించడం ఏంటని మండిపడుతున్నారు. ఇలాంటి అక్రమ నిర్మాణాలతో ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించకుండా నిర్మించే అపార్ట్‌మెంట్‌లో నివసించే ప్రజలకు భవిష్యత్తులో ముప్పు తప్పదని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ నిర్మాణానికి పర్మిషన్ ఆర్డర్‌లో స్పష్టంగా ఫైర్ సేఫ్టీ, పార్కింగ్ స్థలం, రోడ్డు ఆక్రమణ నిషేదం అని స్పష్టంగా పేర్కొన్నప్పటికి ఈ షరతులను గాలికి వదిలేశారని స్థానికులు మండిపడుతున్నారు. బిల్డింగ్ పర్మిషన్‌లో తప్పనిసరిగా పాటించాల్సిన ముందు, పక్క, వెనుక సెట్‌బ్యాక్‌లను పూర్తిగా విస్మరించి నిర్మాణం కొనసాగిచండం తెలంగాణ మున్సిపల్ యాక్ట్-2019కి పూర్తిగా విరుద్ధమని దీనిపై వెంటనే అధికారులు స్పందించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

**ఈ ఆక్రమ నిర్మాణం-ప్రజా భద్రతకే ముప్పు**

ఇంత స్పష్టమైన ఉల్లంఘనలు జరుగుతున్నా వికారాబాద్ మునిసిపల్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. బహుళ అంతస్తుల భవనాలకు వర్తించే ఫైర్ సేఫ్టీ, స్ట్రక్చరల్ స్టేబిలిటీ వంటి కీలక అంశాలపై కూడా తనిఖీలు జరిగిన దాఖలాలు లేవని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజా భద్రతకే ప్రమాదకరంగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మించే భవనాలు భవిష్యత్తులో ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారే అవకాశం ఉందని పట్టణవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో ఫైర్ ఇంజిన్ వెళ్లే మార్గాలు లేకుంటే ప్రమాదకరమని చెబుతున్నారు. ఈ అక్రమ నిర్మాణంపై తక్షణమే సైట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించి, అవసరమైతే పనులను నిలిపివేయాలని స్థానికులు ఉన్నత స్థాయి అధికారులను కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా రోడ్డు ఆక్రమణను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

**అక్రమ నిర్మాణాలతో - మున్సిపాలిటీకి చెడ్డపేరు..!**

తెలంగాణ రాష్ట్రంలో వికారాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి పరంగా ముందంజలో నిలవడంలో మున్సిపల్ అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నారు. రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం, పచ్చదనం వంటి అంశాల్లో వికారాబాద్‌ను ఆదర్శంగా నిలబెట్టే దిశగా మున్సిపల్ కమీషనర్ జాకిర్ అహ్మద్ నిరంతరం కృషి చేస్తున్నారు. అయితే కొన్ని చోట్ల వెలుగుచూస్తున్న అక్రమ నిర్మాణాలు, సెట్‌బ్యాక్ ఉల్లంఘనలు మున్సిపాలిటీకి, మున్సిపల్ అధికారులకు చెడ్డపేరు తీసుకొస్తున్నాయి. అధికారుల అనుమతులు లేకుండా లేదా అప్రూవ్ ప్లాన్‌కు విరుద్ధంగా జరుగుతున్న ఈ నిర్మాణాల వల్ల ప్రజల్లో మున్సిపల్ వ్యవస్థపై తప్పుదారి పట్టించే అభిప్రాయాలు ఏర్పడుతున్నాయి. అందుకే ఇలాంటి అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అదికారులు చర్యలు తీసుకుంటే మున్సిపల్ అధికారులపై ప్రజలకు నమ్మకం కలిగే ఆస్కారం ఉంటుంది. వెంటనే అధికారులు స్పందించి అక్రమంగా కొనసాగుతున్న శ్రీరక్ష కన్‌స్ట్రక్షన్ నిర్వహకులపై కఠిన చర్యలు తీసుకొని మున్సిపల్ అధికారులపై ప్రజలలో నమ్మకం కలిగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# గాంధీజీ పేరు పలకడం ఇష్టం లేకనే కుట్ర

24 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందన్నారు. ఎల్ఐసీ వంటి సంస్థలను ప్రైవేట్ పరం చేసేందుకు యత్నిస్తుందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందని, బీజేపీ పుట్టి 70 ఏళ్లు అవుతందని, ఆర్ఎస్, వీహెచ్‌పీ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనలేదన్నారు. బీజేపీకి చరిత్ర లేదన్నారు. మోదీ వేసుకునే డ్రస్సు ఒక్కోటి రూ. 10-15 లక్షలు ఉందన్నారు. నెహ్రూకు తరగని ఆస్తులు ఉన్నప్పటికీ.. దారదత్తం చేసిన వ్యక్తి నెహ్రూ అని 12 సంవత్సరాలు దేశం కోసం జైలు జీవితం గడిపిన గొప్ప వ్యక్తి నెహ్రూ అని చెప్పారు. ఈజీఎస్‌లో గాంధీజీ పేరు తొలగించడం దారుణమని ఆయన పేర్కొన్నారు.

**పేరు మార్చడం కుట్రపూరితం**
**ఏఐసీసీ సభ్యుడు చల్లా వంశీచంద్‌రెడ్డి**



ఈజీఎస్‌లో గాంధీ పేరు మార్చడ కుట్రపూరితమని ఏఐసీసీ సభ్యుడు చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. ఎలాంటి సంప్రదింపులు లేకుండా, భాగస్వాములతో సంప్రదింపులు జరపకుండా, విపక్షాలను పరిగణలోకి తీసుకోకుండా కేంద్రం ఈ తీసుకున్న మార్పులు దేశ వ్యాంప్తంగా ప్రజలు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. 20 ఏళ్ల క్రితం మన్మోహ న్‌సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు ఎంపీఎన్‌ఆర్‌జీఎస్‌ను పార్లమెంట్‌లో ఏకాభిప్రాయంతో ఆమోదించినడం జరిగిం దన్నారు. ఈ పథకంలో పేదల ఉపాధికి చట్టపరమైన హక్కు లభించిందన్నారు. పంచాయతీలు బలపడేందుకు దోహదప డిందని తెలిపారు. దేశ వ్యాప్తంగా ఆందోళన తపదని, పేదలకు అండగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు.



**ప్రధాని మోదీకి బుద్ధి చెప్పాలి**
**జిల్లా పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి**



ఈజీఎస్‌లో గాంధీజీ పేరు లేకుండా కుట్ర పన్నుతున్న ప్రధాని మోదీకి సరైన బుద్ధి చెప్పాలని డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి అన్నారు. ఈజీఎస్ పథకాన్ని కొల్లగొట్టే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. సాంకేతిక పరిజ్ఞానం తీసకువచ్చిందే కాంగ్రెస్ అని తెలిపారు. నల్ల చట్టాలను తీసుకు వచ్చి రైతులను ఇబ్బంది పెట్టిన మోదీకి రైతులు ఎలా బుద్ధి చెప్పారో... అలాగే దేశ ప్రజలు సరైన బుద్ధిచెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్నే మార్చేందుకు మోదీ ప్రయత్నం చేస్తున్నాడని, గాంధీజీ కలలను కాలరాస్తున్నాడని ఆయన ఆరోపించారు.

**ఉపాధి పథకం పేరు మార్పు సిగ్గు చేటు**
**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

దేశానికి స్వాతంత్ర్య ఫలాలు అందించిన మహాత్మాంధీ పేరును ఉపాధిహామి పథకం నుంచి తొలగించడం జాతి పితను అవమానించడమేనని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పేదలకు అండగా నిలిచేందుకు 2004లో తీసుకు వచ్చిన ఈజీఎస్ పథకానికి బీజేపీ సర్కార్ తూట్లు పొడుస్తుందని ఆరోపించారు.

**గాంధీజీ పేరు తీఈసేస్తే చరిత్ర మారుతుందా?**

గాంధీజీ పేరును ఈజీఎస్ నుంచి తీసేస్తే చరిత్ర మారుతుందా అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రశ్నించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా ఉన్న ఈ పథకం పేరు మారిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోకపోతే ప్రజలే తగిన విధంగా బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

**భాపూజీని అవమానించడమే..**
**చేవెళ్ల నియోజకవర్గ పార్టీ ఇంచార్జి పామెన భీమ్ భరత్**

గాంధీజీ పేరును ఉపాధి హామీ పథకం నుంచి తొలగించడం అంతర్జాతీయ స్థాయిలో బాపూజీని అవమానించడమేనని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామెన భీమ్ భరత్ అన్నారు. నిసరన కార్యక్రమంలో ఆయన మాట్లాడూత నాధురాం గాడ్సే మహాత్మాగాంధీని చంపేసిన విషయాన్ని వివరించారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో నాటి నుంచి నేటి వరకు భారతీయుల గుండెల్లో జాతిపిత పేరు చిరస్మరణీయమన్నారు. ఎన్డీ కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ.. గాంధీజీ పేరును చరిత్ర పుటల్లో లేకుండా చేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

**పథకాన్ని తొలగించే ఉద్దేశంతోనే గాంధీజీ పేరు మార్పు**
**రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి**

జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకాన్ని తొలగించాలనే ఉద్దేశంతోనే పథకంలో గాంధీజి పేరును మార్చాలనే చేస్తున్నారని రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి అన్నారు. పనిలేని వారికి పనిని కల్పించాలనే ఉద్దేశంతో ఉపాధిహామి పథకాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలో నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ ఉపాధిహామి పథకాన్ని ప్రారంభించినట విషయాన్ని వివరించారు.

**మహాత్ముని పేరు మార్చడం హీనమైంది**
**రాష్ట్ర స్పోక్ పర్సన్ గౌరీ సతీష్ -**

మహాత్ముని పేరు మార్చడం హీనమైందని కాంగ్రెస్ పార్టీ ... తీసుకు వచ్చిన గాంధీజీ పేరు తొలగించడంపై చేస్తున్న కుట్రను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గాంధీజీ పేరుతోనే ఈజీఎస్ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.

**రెండో సారి గాంధీజీని చంపుతున్నారు.**
**రాష్ట్ర పార్టీ సీనియర్ నాయకులు జనార్ధన్‌రెడ్డి**

ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకంలో గాంధీజి పేరును తొలగించి మరోసారి గాంధీజిని చంపుతున్నారని రాష్ట్ర పార్టీ సీనియర్ నాయకులు జనార్ధన్‌రెడ్డి అన్నారు. ఈజీఎస్ చట్టాన్ని తయారు చేసేందుకు ఏడాది కాలం పట్టిందన్నారు. నాగార్జున సాగర్, శ్రీశైలం డ్యాం కట్టింది నెహ్రూ అని, నెహ్రూ పేరు తలచేందుకు కూడా బీజేపీ ఇష్టపడటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్, కాంటెస్టేడ్ ఎమ్మెల్యేలు జగదీశ్వర్‌గౌడ్, ముద్దగోని రామ్మోహన్‌గౌడ్, కార్పొరేషన్ చైర్మన్లు జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, జైపాల్, చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జి బొంతు రామ్మోహన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు వేణుగౌడ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్‌రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ మెంబర్ ప్రకాశ్‌గౌడ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ సానం శ్రీనివాస్, సెక్రటరీ శివకుమార్, యువజన కాంగ్రెస్ జిల్లా అద్యక్షుడు నాగేందర్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అద్యక్షుడు రోహిత్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు దేపబాస్కర్‌రెడ్డి, సురేందర్, పారిజాత నర్సింహారెడ్డి, ఉదయమోహన్‌రెడ్డి, సదాలక్ష్మీ, సర్ధార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, ఆగిరెడ్డి, వీరేంద్‌రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంటారెడ్డి, మండలాల అధ్యక్షుడు మాణయ్య, వెంకటయ్య, జనార్ధన్‌రెడ్డి, చెన్నయ్య, నర్సింహులు, చేవెళ్ల మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, సామ వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సర్ధార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ జైపాల్‌రెడ్డి, శ్రీపాల్, దిశ్యంత్, తదితరులుపాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతల అత్యుత్సాహం...



▶▶ ప్రమాణ స్వీకారం నేపథ్యంలో అమ్మవారి ఆలయంపై పార్టీ జెండాల ఏర్పాటు

▶▶ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన బజరంగ్ దళ్ ▶▶ బజరంగ్ దళ్ విభాగ్ కన్వీనర్ గూడెం రమేష్ ▶▶ విషయం ఎంపిడిఓ దృష్టికి వెళ్లడంతో తొలగించిన వైనం

షాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 21) రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం చందనవెల్లి గ్రామంలో అమ్మవారి ఆలయంపై కాంగ్రెస్ పార్టీ జెండాలు, తోరణాలు ఏర్పాటు చేయడాన్ని బజరంగ్ దళ్ తీవ్రంగా ఖండించింది. ఈ వ్యవహారంపై బజరంగ్ దళ్ విభాగ్ కన్వీనర్ గూడెం రమేష్ ఘాటుగా స్పందించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన సర్పంచ్ నవనీత స్వామి ఈ నెల 22వ తేదీ సోమవారం ప్రమాణస్వీకారం చేసేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో గ్రామంలో రాజకీయ జెండాలు ఏర్పాటు చేయాల్సిన వారు దేవాలయాలను వేదికగా మార్చడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. పవిత్రమైన అమ్మవారి ఆలయంపై పార్టీ జెండాలు, తోరణాలు కట్టడం తీవ్ర అభ్యంతరకరమని అన్నారు. ఈ విషయంపై వెంటనే గ్రామ సెక్రటరీ, యంపిడిఓ, ఎమ్మార్వోతో పాటు సంబంధిత స్థానిక ప్రభుత్వ అధికారులు స్పందించాలని ఆలయంపై ఏర్పాటు చేసిన జెండాలు, తోరణాలను తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ చర్యలకు పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ అండతోనే ఇలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగుతున్నాయని ఆరోపించిన గూడెం రమేష్, హిందువుల మనోభావాలు దెబ్బతీసే ఇలాంటి చర్యలు చేపడితే కాషాయం రుచి చూపించవలసి వస్తుందన్నారు. వెంటనే ఈ చర్యను వెనక్కి తీసుకోకపోతే బజరంగ్ దళ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతారని హెచ్చరించారు. అవసరమైతే సోమవారం జరగనున్న ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని కూడా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఆలయాలు రాజకీయాలకు అతీతంగా ఉండాలని, దేవాలయాల పవిత్రతను భంగం చేసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన తేల్చిచెప్పారు.

విషయం యంపిడిఓ దృష్టికి వెళ్లడంతో తొలగించిన వైనం...
విషయం వివిధ సామాజిక మాధ్యమాల్లో ఎంపిడిఓ దృష్టికి వెళ్లడంతో ఆమె వెంటనే స్పందించి చర్యలకు ఉపక్రమించారు. తన సిబ్బందిని పంపించి ఆలయంపైనుంచి పార్టీ జండాలను తొలగింపజేశారు. అందరు నిబంధనలను పాటించాలని సూచించారు. ఎంపిడిఓ సిబ్బంది జెండాలను తొలగించడంతో బజరంగ్ దళ్ నేతలు హర్షం వక్తం చేసారు.



## మహిళా శక్తి ప్రాధాన్యతపై అవగాహన కల్పించిన సప్త శక్తి సంగం

▶▶ స్త్రీ శక్తి దేశ అభివృద్ధికి మూలం - సప్త శక్తి సంగంలో వక్తల సందేశం

▶▶ శ్రీమతి వెలగపూడి విమలావతి మెమోరియల్ శ్రీ సరస్వతీ శిశు మందిర్ షాబాద్






షాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 21)షాబాద్‌లోని శ్రీమతి వెలగపూడి విమలవతి మెమోరియల్ శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు సప్త శక్తి సంగం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సప్త శక్తి సంగం సభ్యురాలు రాజేశ్వరి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వాణి సక్కుబాయి ఇతర పెద్దలతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ... భూమిపై 84 లక్షల జీవరాశులు ఉన్నాయని, శ్రీకృష్ణ భగవానుడిలో అనేక శక్తులు ఉండగా అందులో ఏడు శక్తులు ముఖ్యమని, ఆ శక్తులు స్త్రీలో కూడా నిక్షిప్తమై ఉన్నాయని తెలిపారు. దేశం, సమాజం, కుటుంబం ఈ మూడింటికీ పరస్పర సంబంధం ఉందని, బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులున్నప్పటికీ దుర్గామాతను పూజించడంలో మహిళా శక్తి ప్రాధాన్యత స్పష్టమవుతుందని వివరించారు. 'మాతృ దేవో భవ' అనే భావన ద్వారా మహిళా గౌరవాన్ని గుర్తు చేశారు. ప్రధాన ఉపాధ్యాయులు, విశ్వ హిందూ పరిషత్ దుర్గావాహిని రాష్ట్ర కన్వీనర్ వాణి సక్కుబాయి మాట్లాడుతూ... లక్షల సంవత్సరాల క్రితం జన్మించిన గార్గీ మాతను ఇప్పటికీ స్మరిస్తున్నామని, ప్రతి స్త్రీ తన కుటుంబం కోసం త్యాగం చేస్తూ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. రాణి రుద్రమదేవి, రాణి లక్ష్మీబాయి, చాకలి ఐలమ్మ, సావిత్రిబాయి పూలే వంటి మహనీయుల సేవలను వివరించి 'భారత్ మాతాకీ జై' అంటూ ప్రసంగాన్ని ముగించారు. కార్యక్రమంలో పాల్గొన్న మాతలకు ప్రశ్నలు వేసి సరైన సమాధానాలు చెప్పిన వారికి అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు హరిశంకర్, కార్యదర్శి ఈరంగారి రమేష్, సమితి అధ్యక్షులు గోపాల్ రెడ్డి, కోశాధికారి యాదవరెడ్డి, సమితి కార్యదర్శి నారాయణ, పూర్వ విద్యార్థి పరిషత్ అధ్యక్షులు శివరాజ్ గౌడ్, ప్రధానాచార్యులు కారం వీరయ్యతో పాటు ఆచార్య బృందం పాల్గొన్నారు.

## కోహెడ ను ప్రత్యేక డివిజన్ గా ఏర్పాటు చేయాలని నిరాహార దీక్ష చేసిన అఖిలపక్ష నాయకులు







తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( డిసెంబర్ 21) : తుర్కయంజాల్ మున్సిపాలిటీని రెండు డివిజన్లుగా విభజించాలనే ప్రతిపాదనకు వ్యతిరేకంగా మున్సిపాలిటీని మూడు డివిజనులుగా విభజించడంతో పాటు కోహెడ ను ప్రత్యేక డివిజన్ గా విభజించాలని ఆదివారం కోహెడలో అఖిలపక్ష నిరాహార దీక్ష కార్యక్రమంతో పాటు వంటవార్పు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా దీక్ష చేపట్టిన కోహెడ గ్రామస్థులకు భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మద్దతు తెలియజేశారు.ఈ సందర్భంగా బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ ఎక్కువ జనాభా ఉన్న గ్రామాన్ని విడిచి అతి తక్కువ జనాభా ఉన్న ఎమ్మెల్యే గ్రామాన్ని డివిజన్ గా ఏర్పాటు చేసుకోవడం వెనుక స్థానిక ఎమ్మెల్యే హస్తం ఉందని, ఎమ్మెల్యే అండతోనే తుర్కయంజాల్ మున్సిపాలిటీని రెండు డివిజన్లుగా ఏర్పాటు చేయడం వెనుక వారి స్వలాభం ఉందని మండిపడ్డారు.తుర్కయంజాల్ మున్సిపాలిటీని మూడు డివిజన్లుగా ఏర్పాటు చేయడంతో పాటు ఎక్కువ జనాభా ఉన్నట్టువంటి కోహెడ ను ప్రత్యేక డివిజన్ గా ఏర్పాటు చేసేంతవరకు తనవంతు పూర్తి సాయ సహకారాలు అందజేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కందాల బలదేవ్ రెడ్డి, బిందు రంగారెడ్డి, కొత్త రాంరెడ్డి, బీజేపీ సర్కిల్ అధ్యక్షులు ఎలిమినేటి నర్సింహా రెడ్డి, అర్జున్ గౌడ్, బుడ్డ బాబు,యూసుఫ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఆత్మీయ అభినందన సభ

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నూతన సర్పంచ్‌లు, వార్డ్ సభ్యులకు ఘన సన్మానం




షాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 21)షాబాద్ మండలంలోని చందంవెల్లి గ్రామంలో ఆత్మీయ అభినందన సభలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నూతన సర్పంచ్‌లు వార్డ్ సభ్యులు చేవెళ్ల నియోజకవర్గ శాసనసభ్యులు కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైతాబాద్ సర్పంచ్ క్రోల్ల శాంతమ్మ యాదయ్య, అంతారం గ్రామ సర్పంచ్ ఈగ ప్రభాకర్ రెడ్డి, కేసారం గ్రామ సర్పంచ్ సుభాష్, పోతుగల్ గ్రామ సర్పంచ్ పామెన నరసింహులు, నాగర గూడ గ్రామ సర్పంచ్ స్వరూప మహేందర్ గౌడ్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామాభివృద్ధికి కృషి చేయాలనీ, గ్రామాల్లోని ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, మాజీ సర్పంచ్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు కార్యకర్తలు పాల్గొని పార్టీ బలోపేతానికి కలిసి పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.

# నేడే గ్రామ పంచాయతీ నూతన పాలక వర్గం ప్రమాణస్వీకారం

కందుకూరు,మేజర్‌న్యూస్(డిసెంబర్ 21):గ్రామ పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యులు ప్రామాణ స్వీకారం నేడు నిర్వహిండం జరుగుతుందని ఎంపిడివో సరిత తెలిపారు. మండ లంలోని 35 గ్రామ పంచాయతీలలో 3 పంచాయతీలు ఏకగ్రీవంగా కావడంతో 32 గ్రామాలలో ఎన్నికలు నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నేడు ఉదయం 35 గ్రామ పంచాయతీ కార్యాలయాలో ఉదయం 10:30 గటలకు ప్రత్యేక అధికారులతో నూతనంగా ఎన్నికైనా సర్పంచ్‌లకు, వార్డు సభ్యులకు ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించచడం జగరుతుందని ఎంపీడీవో పేర్కొన్నారు.

# సగానికి పైగా సర్పంచ్‌లు విద్యావంతులే

**▶▶ ఉన్నత చదువులు చదివి ప్రజాసేకై ముందుకు ▶▶ 35 గ్రామ పంచాయతీలలో 12 మంది డిగ్రీ పూర్తి, 5 ఇంటర్,6 పది, మిగతా ఐదు లోపు ▶▶ రిటైర్ట్ ఎస్సై సర్పంచ్‌గా ఎన్నిక**

కందుకూరు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 21): ఉన్నత చదువులు చదివి ప్రజాసేవకై ముందుకు వచ్చి పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. కందుకూరు మడలంలోని 35 గ్రామ పంచాయతీలలో 12 మంది డిగ్రీ పూర్తి, 11 మంది ఇంటర్,6 మంది పదవ తరగతి, మిగతా సర్పంచ్‌లు 5 లోపు చదువుకున్నావారు ఉన్నారు. విద్యావంతులు ప్రజాప్రతినిధులుగా గ్రామ ప్రథమ పౌరులుగా ఎన్నిక కావడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


రాచులూరు సర్పంచ్ తిరుగమల్ల సుమలత

★ రాచూలూరు సర్పంచ్ తిరుగమల్ల సుమలత:పీజీ పూర్తి చేసి ఉపాధ్యాయ శిక్షణ పొంది పోటీ పరీక్షలకు సిద్దమై తృటిలో ఉద్యోగం తప్పింది.రాచులూరు గ్రామ పంచాయతీ (ఎస్సీ) మహిళా రిజర్వుడు కావడంతో పోటీలో నిలిచిన సుమలతను గ్రామప్రజలు బ్రహ్మరథం పట్టి 694 భారీ మెజార్టీ అందించారు. ఉన్నత విద్యావంతురాలు కావడంతో గ్రామప్రజలు ఆదరించి విజయాన్ని కట్టబెట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామప్రజలు కుల,మతాలు, పార్టీలకు అతీతంగా ఆదరించి సర్పంచ్‌గా ఎన్నుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని, నాశాయ శక్తుల ప్రభుత్వం నుండి వచ్చే నిధులతో గ్రామ అభివృద్ధికి పాటుపడుతానని తెలిపారు.


బేగంపేట్ సర్పంచ్ జాపాల పూజ

★బేగంపేట్: జాపాల పూజ డిగ్రీ పూర్తి చేసి ఉపాధ్యాయ శిక్షణ పొందుతుంది.సర్పంచ్ ఎన్నికలు రావడంతో బిసీ మహిళా రిజర్వు కావడంతో పోటీలో నిలిచి పోటాపోటీగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఆదరించి 260 ఓట్ల మెజార్టీ అందించారు. ఈసందర్భంగా పూజ మాట్లాడుతూ..గ్రామంలో యువకులు, పెద్దలు, మహిళలు మద్దతుగా నిలచి నన్ను గ్రామ ప్రథమ పౌరురాలుగా ఎన్నుకోవడం ప్రజలకు ఋణపడి ఉంటానని పేర్కొన్నారు. గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని వివరించారు.



బైరాగిగూడ సర్పంచ్ పల్స కృష్ణ గౌడ్

★బైరాగిగూడ సర్పంచ్ పల్స కృష్ణగౌడ్(రిటైర్ట్ ఎస్సై) పోలీసు శాఖలో ఉద్యోగ బాధ్యతలో ప్రజలు సేవలు అందించిన కృష్ణగౌడ్ ఉద్యోగ విరమణ తర్వాత రాజకీయాలపై ఆసక్తిలో ప్రజాప్రతినిధిగా ప్రజలకు సేవాచేయాలనే సంక ల్పంతో ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో గ్రామ ప్రజల ఆత్మాభిమానంతో విజయం సాధించారు. ఉద్యోగంలో సేవలు అందించడం గొప్పగా అనిపించినప్పటికి, ప్రజాక్షేత్రంలో నిలబడి ప్రత్యక్షంగా మరిన్ని సేవలను నావంతుగా అందించాలన్నదే ప్రథమ కర్తవ్యం అని అన్నారు. నాపై నమ్మకంతో గ్రామ ప్రథమ పౌరునిగా ఎన్నుకున్న ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




# కడ్తాల్, మైసిగండి నూతన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లకు ఘన సత్కారం





కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 21): కడ్తాల్ గ్రామపంచాయతి నూతన సర్పంచ్‌గా ఎన్నికైన రాయికంటి బిక్షపతి, ఉపసర్పంచ్ ఈరెడ్డి యాదగిరిరెడ్డి, వార్డుసభ్యులను శనివారం కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే, ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి శాలువాలతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులుగా ఎన్నికైన భానుకిరణ్, విజయ రాథోడ్, మంకీ మహేష్ , ముత్తు కృష్ణ, నాయకులు మల్లయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని మైసిగండి నూతన సర్పంచ్‌గా ఎన్నికైన జఠావత్ ప్రేమజవహర్‌లాల్‌నాయక్, ఉపసర్పంచ్ హీరాసింగ్ నాయక్‌లను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ మేరకు మైసిగండిలో నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డుసభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తులసి రామ్ నాయక్, సబావట్ వినోద్ నాయక్, రవి నాయక్, అమర్ సింగ్ నాయక్, భాస్కర్ నాయక్, స్థానిక కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, హనుమాన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారులు ఇంకా ఎప్పుడు మేల్కొంటారు



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 21)ః మణికొండ మున్సిపల్‌లోని దొమల నివారణపై మున్సిపల్ అధికారులు ఇంకా ఎప్పుడు మెల్కోంటారని మణికొండ మున్సిపల్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా మణికొండ మున్సిపల్‌లోని నెక్నాంపూర్, అల్కాపూర్ టౌన్షిప్ చుట్టుపక్కల నివసించే స్థానికులు దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పలుమాలు మున్సిపల్ అధికారులకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు మోరపెట్టుకున్నా పట్టించుకొని అధికారులు, అధికారంలో ఉన్నరోజు ఏనాడు పట్టించుకొని వీరు శుక్రవారం మున్సిపల్ అధికారులతో కలిసి నెక్నాంపూర్ చెరువును మున్సిపల్ అధికారులతో పర్యటించడం హాస్యాస్పదం అన్నారు. ఇప్పటికైనా అధికారులు నిద్రను మోల్కొని చెరువులోని గుర్రపు డెక్కను తీసేసి, దొమల నివారించాలని కొరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంబగళ్ల దనరాజ్, గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేందర్‌నాద్‌రెడ్డి, అందె లక్ష్మణ్‌రావు, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, బొడ్డు శ్రీధర్, మహమ్మద్ ఆరిఫ్, భాను చందర్, మాల్యాద్రి నాయుడు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అధాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలి

**-లోక్‌అధాలత్‌లో 1019 కేసులు పరిష్కారం -రూ.24లక్షల57వేల200 జరిమానా**




చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 21) ః జాతీయ లోక్ అధాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అడిషనల్ జడ్జీ భృంగి శ్రీనివాసులు, చేవెళ్ల కోర్టు సీనియర్ సివిల్ జడ్జీ దశరథ రామయ్య అన్నారు. చేవెళ్ల కోర్టు ఆవరణలో ఆదివారం జూనియర్ సివిల్ జడ్జి ఉపధ్యాయ విజయ్‌కుమార్, రిటైర్డ్ సీనియర్ సివిల్ జడ్జీ జె.సాంబశివరావుతో కలిసి నిర్వహించిన జాతీయ లోక్‌అధాలత్‌లో 1019 కేసులు పరిష్కరించి రూ. 24లక్షల57వేల200 జరిమానా విధించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... పెండింగ్‌లో ఉన్న కేసులను రాజీపడడం వల్ల తక్షణమే పరిష్కారం జరుగుతుందన్నారు. కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని, రాజీమార్గం ఎంచుకుని కేసులను లోక్‌అధాలత్‌లో పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్‌అధాలత్‌లో పరిష్కారమైన కేసులు మరోసారి కోర్టును ఆశ్రయించాల్సిన అవసరం ఉండదని చెప్పారు. ఈలోక్ అధాలత్‌లో సీనియర్ సూపరింటెండెంట్ యాదయ్య, క్రిష్ణవేణి, ఇందిర, బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి మహేష్‌గౌడ్, అసోసియేషన్ ఉపాధ్యక్షులు జి.కృష్ణ, సీనియర్ న్యాయవాధులు నర్సింలు, చంద్రశేఖర్, కృష్ణగౌడ్, సత్యనందం, కుమార్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, తలారి ప్రకాష్, రామకృష్ణ, కోర్టు సిబ్బంది నర్సింలు, అనిల్‌కుమార్, అనంద్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# ఎట్టకేలకు నోముల ఉపసర్పంచ్ ఎన్నిక

**★ డ్రా పద్దతిన ఉపసర్పంచ్‌గా ఎన్నికైన దుర్గేష్**



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 21) : మండలంలోని నోముల గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఎన్నికను అధికారులు శనివారం ఎట్టకేలకు పూర్తి చేశారు. కోరం లేక వాయిదా పడిన విషయం విదితమే. పోలింగ్ అయిపోయిన నాటి నుండి వరుసగా రెండు సార్లు ఉపసర్పంచ్ ఎన్నిక కోసం ఎంపీడీవో, ఆర్వో, పంచాయతీ అధికారులు ప్రయత్నించినా ఏ పార్టీకి కోరం లేకపోవడంతో వాయిదా పడింది. గ్రామంలో బీఆర్ఎస్, సీపీఎం, బిజెపి పొత్తుతో ఎన్నికల్లోకి వెళ్లగా బీఆర్ఎస్ అభ్యర్థి బత్తుల శృతి కర్ణాకర్ రెడ్డి విజయం సాధించారు. అదే విధంగా నాలుగు వార్డులో కాంగ్రెస్, మూడు వార్డులో బీఆర్ఎస్, ఒక వార్డులో బిజెపి, ఇతరులు ఒక వార్డు గెలిచారు. అయితే ఏ పార్టీకి కోరం లేకపోవడంతో ఉపసర్పంచ్ పదవికి తీవ్ర పోటీ ఏర్పడింది. ఇరు పార్టీలకు సమాన మెజారిటీ ఉండటంతో ఉపసర్పంచ్ పదవికి డ్రా నిర్వహించారు. 1వ వార్డు సభ్యులు దండేట్కర్ దుర్గేష్, 2వ వార్డు సభ్యులు యంపల్ల తిరుమల్‌రెడ్డి పోటీ పడ్డారు. అధికారులు ఇద్దరి పేర్లను డ్రా తీయగా , దండేట్కర్ దుర్గేష్‌ను ఉపసర్పంచ్ పదవి వరించింది.

# మహిళలు అన్ని రంగాలల్లో ముందు ఉండాలి




మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 21)ః మహిళలు అన్ని రాంగాల్లో ముందు ఉండాలని నరేందర్ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని సుందర్‌గార్డెన్‌లో డివిజన్ మహిళ విశ్వజని సంఘం వారు ఏర్పాటుచేసిన చేనేత, హస్తకళ ఉత్పత్తులు, ఆర్గానిక్ వస్తువులు, సేంద్రియ ఉత్పత్తులు ఇతర నిత్య అవసరల ప్రదర్శన ఏర్పాటుచేయగా ముఖ్యఅతిధిగా మణికొండ మున్సిపల్ మాజీ చైర్మన్ నరేందర్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పురుషోత్తం, నాయకులు అహ్మద్ షాఖాన్, యాలల నరేష్, కిరణ్‌కుమార్, ఇందిరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజీయే రాజమార్గంలోక్ అదాలత్‌లో 136 కేసుల పరిష్కారం

ఆమనగల్లు మేజర్ న్యూస్ (డిసెంబర్ 21)కేసుల పరిష్కారానికి నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమనగల్లుజూనియర్ సివిల్ జడ్జి కాటం స్వరూప కోరారు.పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఆదివారం ప్రత్యేక జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. కార్యక్రమంలో 136 కేసులు పరిష్కారమైనట్లు జూనియర్ సివిల్ జడ్జ్ కాటం స్వరూప చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసుల పరిష్కారంలో రాజీమార్గమే రాజమార్గమని అన్నారు.అడ్మిషన్ కేసులు 46, ఈ పెటి కేసులు 63, కాంప్రమైజ్ కేసులు 23, పి ఎల్ సి కేసులు మూడు, సివిల్ కాంప్రమైజ్ కేసు ఒకటి పరిష్కారమైనట్లు ఆమె వివరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యాదిలాల్, ఆమనగల్లుఎస్సై వెంకటేష్, కడ్తాల్, తలకొండపల్లి, మాడుగుల ఎస్సైలు, న్యాయవాదులు, కోర్టు కానిస్టేబుల్స్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## అయ్యప్ప స్వామి కృపతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి: కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

### నాదర్‌గుల్ అయ్యప్ప స్వామి ఇరుముడి మహోత్సవం





బాలాపూర్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 21):హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా జీవించాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు.నాదర్‌గుల్ డివిజన్లో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ సన్నిధిలో నిర్వహించిన అయ్యప్ప స్వామి ఇరుముడి మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ మహోత్సవంలో లక్ష్మారెడ్డి తన సతీమణి విజయారెడ్డితో కలిసి కుటుంబ సభ్యులతో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కే ఎల్ ఆర్ వ్యక్తిగత సిబ్బంది జి. హనుమంతరావు (పి ఏ – పి ఆర్ ఓ), గురుస్వామి ఇరుముడి, మహాపడి పూజ మహోత్సవంలో పాల్గొనగా, ఆలయ ప్రాంగణం అయ్యప్ప స్వాముల శరణుఘోషతో మార్మోగింది. భక్తుల నినాదాలతో ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడిందిని పలువురు అన్నారు.
ఇరుముడి మహోత్సవానికి హాజరైన కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, విజయారెడ్డి దంపతులకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ప్రజాసేవే లక్ష్యంగా, ఆధ్యాత్మికతతో పాటు సామాజిక బాధ్యతను మేళవిస్తూ ముందుకు సాగుతున్న లక్ష్మారెడ్డి దంపతుల పాల్గొనడం భక్తుల్లో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపిందిని అన్నారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ…అయ్యప్ప స్వామి కృపతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి, ప్రజల జీవితాల్లో శాంతి, ఆరోగ్యం, ఆనందం నిలవాలి" అని ప్రార్థించినట్లు తెలిపారు.
ఇరుముడి మహోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, శాస్త్రోక్త కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించాయని కొనియాడారు. ఈ పూజ లో అత్యధిక భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

### బాలాపూర్ వేణుగోపాల స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో 18వ మెట్టు మహోత్సవం



బాలాపూర్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 21):మహేశ్వరం నియోజకవర్గం జీహెచ్‌ఎంసీ పరిధిలోని బాలాపూర్ డివిజన్, బాలాపూర్ గ్రామంలో ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి 18వ మెట్టు మహా పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. బాలాపూర్ డివిజన్లో బాలాపూర్ గ్రామం చెందిన ముత్యాల సురేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహా పడిపూజకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి స్వామి దర్శనం చేసుకున్నారు. ఆలయ ప్రాంగణం అయ్యప్ప స్వామి శరణుఘోషతో మార్మోగుతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో వంగేటి లక్ష్మారెడ్డి, గుండోజి రఘునందన్ చారి, వంగేటి లక్ష్మీలక్ష్మారెడ్డి, అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి, గురుస్వామి జూకంటి సురేష్ గౌడ్, మున్నా, రిథున్ రెడ్డి, పాండు, హరి గౌడ్, మోర కృష్ణ, విజయ్, అశ్విన్ రెడ్డి హరిహరి పుత్ర పూజల్లో భాగస్వాములయ్యారు.
అలాగే బడంగ్పేట్ సర్కిల్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, మాధవరెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ సిల్వేరి సాంబశివ, రాళ్లబండి కుమార్ గౌడ్ తదితర ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.అయ్యప్ప స్వామి మహా పడిపూజ సందర్భంగా నిర్వహించిన శాస్త్రోక్త కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించగా, స్వామి కృపతో ప్రజలందరికీ శాంతి, ఆరోగ్యం, సుభిక్షం కలగాలని భక్తులు ఆకాంక్షించారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా బాలాపూర్ పోలీస్ బృందం ప్రత్యేక డ్రైవ్..

▶▶ రాత్రిపూట బయటకు రావద్దు పోలీసులు.. హెచ్చరిక ▶▶ వరుస ఘటనల నేపథ్యంలో బాలాపూర్‌లో కట్టుదిట్టమైన పోలీసు చర్యలు



బాలాపూర్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 21):వరుస నేర ఘటనల నేపథ్యంలో బాలాపూర్ ప్రాంతంలో పోలీసు శాఖ అప్రమత్తమైంది. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది.రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు,ఐపీఎస్ ఆదేశాల మేరకు, మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డి నేతృత్వంలో బాలాపూర్ సిఐ ఎం. సుధాకర్ ఆధ్వర్యంలో మహేశ్వరం ఏసీపీ జానకి రెడ్డి పర్యవేక్షణలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. బాలాపూర్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 40 మంది పోలీసులతో సమస్యాత్మక ప్రాంతాల్లో విస్తృతంగా గస్తీ నిర్వహించామన్నారు. అత్యవసరమైతే తప్ప అర్ధరాత్రి వేళల్లో ప్రజలు బయటకు రావద్దని సూచించారు. అనుమానితులపై ప్రత్యేక నిఘా ఉంచామని, రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత పెంచామని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని, పోలీస్ బృందం తరఫున కోరారు.అలాగే తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై నిఘా ఉంచాలని, వారు చెడు అలవాట్లకు లోనుకాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ సదుపాయం ఉందని తెలిపారు.వ్యాపార సంస్థలు నిర్దేశిత సమయానికి దుకాణాలు మూసివేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులకు సహకారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ప్రజల అప్రమత్తత, పోలీసుల సమన్వయంతోనే నేరాలను నియంత్రించగలమని అధికారులు స్పష్టం చేశారు.



## వినాయక్‌నగర్ కాలనీలో బడంగ్ పేట్ సర్కిల్ డీసీ ఆకస్మిక పర్యటన

### డ్రైనేజీ, రోడ్ల సమస్యలు త్వరగా పరిష్కరిస్తాం : సరస్వతి



బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 21):మహేశ్వరం నియోజకవర్గం జీహెచ్‌ఎంసీ పరిధిలోని గుర్రంగూడ (57)వ డివిజన్ వినాయక్‌నగర్ కాలనీలో బడంగ్‌పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సరస్వతి ఆదివారం నాడు ఉదయం ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఏఈ హరీష్ కూడా ఆమెతో కలిసి కాలనీలోని సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
కాలనీలో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ పనులు, దెబ్బతిన్న రహదారులు, మౌలిక వసతుల లోపాలపై స్థానికుల నుంచి వివరాలు తెలుసుకున్న డీసీ సరస్వతి, అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేయించేలా చర్యలు తీసుకుంటామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు ప్రాధాన్యతతో చేపడతామని తెలిపారు.ఈ పర్యటనలో శ్యామ్, రమేష్ గౌడ్, శివ గౌడ్, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్, పూర్ణ చంద్రారెడ్డి, సంపత్, సోమేశ్వరరావు, ప్రవీణ్, నాగేశ్వరావు, మోహన్ చారి, మల్లికార్జున తదితరులు పాల్గొని అధికారులతో తమ సమస్యలను వివరించారు.అలాగే వినాయక్‌నగర్ కాలనీ వాసులు తమ సమస్యలను బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఆయన స్పందించి, వాటి పరిష్కారం కోసం కమిషనర్ తో చర్చించారని పేర్కొంటూ ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కాలనీలోని సమస్యలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభిస్తుందని అధికారుల హామీతో స్థానికుల్లో ఆశాభావం వ్యక్తమైందని పేర్కొన్నారు.

## ఉన్న భవనాన్ని కూల్చారు.. కొత్త భవనాన్ని అసంపూర్తిగా వదిలేశారు

▶▶ యేండ్లు గడుస్తున్నా స్లాబ్‌కే పరిమితమైన నర్సాయపల్లి గ్రామపంచాయతి నూతనభవనం ▶▶ నేడు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో టెంట్ కిందనే పదవీ ప్రమాణస్వీకారం చేయనున్న కొత్త పాలకవర్గం ▶▶ ఉన్నతాధికారులు స్పందించి గ్రామపంచాయతి నూతన భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయించాలని స్థానికుల వేడుకోలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 21):మాడ్గుల మండలం నర్సాయపల్లి గ్రామపంచాయతికి గత ప్రభుత్వ హాయంలో ఎంఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులు 20లక్షల రూపాయలతో కొత్త భవనం మంజూరైంది. దీంతో ఇరుకైన గదులతో ఉన్న పాత గ్రామపంచాయతి భవనాన్ని కూల్చి కొత్త భవన నిర్మాణానికి అప్పటి కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ శంఖుస్థాపన చేయగా నిర్మాణ పనులు నత్తనడకన సాగుతూ యేండ్లు గడుస్తున్నా నేటికి స్లాబ్‌కే పరిమితమై ఇటు గ్రామస్థులతో పాటు అటు మాడ్గుల- మాల్ ప్రధాన రహదారిపై వచ్చిపోయే వాహనదారులు, ప్రయాణీకులను విస్తుగొలుపుతున్నది. కాగా నిన్నటివరకు గ్రామ పాలన వ్యవహారాలను ప్రభుత్వ పాఠశాల పాత గదిలో సర్ధుకుపోయి సరిపెట్టిన పంచాయతి కార్యదర్శితో పాటు ఈనెల 17న జరిగిన ఎన్నికల్లో సర్పంచ్‌లుగా, వార్డుసభ్యులుగా గెలుపొందిన నర్సాయపల్లి గ్రామ సర్పంచ్ కొత్త జ్యోతిపాండుగౌడ్, ఉపసర్పంచ్, వార్డుసభ్యులంతా నూతన పాలకవర్గ సభ్యులంతా రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సోమవారం తమ పదవీ ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు చేపట్టనుండగా గ్రామపంచాయతి భవనం లేని వెలితి ప్రస్ఫుటమవుతున్నది. సోమవారం నుండి రాబోవు ఐదేండ్లు ప్రజలకు మౌళిక వసతుల కల్పన, గ్రామాభివృద్ధితో పాటు సమస్యల పరిష్కారానికి పాలకవర్గం సమావేశమై తీర్మాణాలు చేసేందుకు సరైన స్థలం, భవనం లేకపోవడం నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డుసభ్యుల్లో ఒకింత అసంతృప్తి నెలకొందని స్థానికులు పేర్కొంటున్నారు.జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న నర్సాయపల్లి గ్రామపంచాయతి నూతన భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ప్రమాదాల నివారణపై నేడు నాట్కో మేకగూడలో మాక్ డ్రిల్

నందిగామ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 21): నందిగామ మండలం నాట్కో కంపెనీ మేకగూడలో సాయంత్రం 5గంటల నుండి రాత్రి 9గంటల వరకు మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నందిగామ తహసీల్దార్ సైదులు తెలిపారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటి వారి మార్గదర్శకాల మేరకు ప్రమాదాల నివారణ, సామాజిక అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఈ మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపకశాఖలకు చెందిన అధికారులు హాజరై ప్రజలకు ఆయా అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తహసీల్దార్ సైదులు తెలిపారు. ఈమేరకు తహసీల్దార్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

## కృషి, పట్టుదలతో ముందుకు సాగే విద్యార్థులు ఉన్నతస్థాయికి చేరుకుంటారు

- కోల్‌కత్తా ఐఐటిలో స్పేస్ ఇంజనీరింగ్‌లో ప్రవేశం పొందిన మైసిగండి గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నతపాఠశాల విద్యార్థి గణేష్
- ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులతో కలిసి గణేష్‌ను సత్కరించిన జిల్లా సహాయ గిరిజన అభివృద్ధి అధికారి వెంకటయ్య



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 21):కృషి, పట్టుదలతో ముందుకు సాగే విద్యార్థులంతా ఉన్నతస్థానాలకు చేరుకుంటారని రంగారెడ్డి జిల్లా సహాయ గిరిజన అభివృద్ధి అధికారి యు. వెంకటయ్య అన్నారు. విద్యార్థులంతా చిన్నతనం నుండే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని లక్ష్యసాధనకు పట్టుదలతో ముందుకు సాగాలని ఆయన కోరారు. కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల 2022-23 ఎస్ఎస్‌సి బ్యాచ్‌కు చెందిన విద్యార్థి గణేష్ కోల్‌కత్తా ఐఐటి నందు స్పేస్ ఇంజనీరింగ్‌లో ప్రవేశం పొందాడు. ఈమేరకు తమ పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి స్పేస్ ఇంజనీరింగ్‌లో ప్రవేశం పొందిన విద్యార్థికి శనివారం హెచ్ఓడబ్లు బాల్‌రాజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాపయ్యల ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏటిడిఓ వెంకటయ్య ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థి గణేష్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కృషి,పట్టుదల,దీక్ష తోడైతే విజయం సాధించడానికి ఎలాంటి అడ్డంకులు అవరోధం కాబోవన్నారు. గణేష్‌ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులంతా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు బాలు, నయీం, సంతోష్, వెంకటయ్య, సరిత, రమ్య, శ్రీశైలం, పి.డి. మంజుల, ఏఎన్ఎమ్ శాంతి, మహేశ్వరీ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్న కార్మికుడిని పట్టించుకోరా...

- పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు లేకపోడంపై ఆగ్రహం
- ఊపిరితిత్తుల సమస్యతో చికిత్స పొందుతున్న పరిశ్రమ కార్మికుడు
- మహిగ్రానైట్స్ పరిశ్రమ ఎదుట గ్రామస్థుల ఆందోళన



మహి గ్రానైట్స్ పరిశ్రమ బోర్డు..

షాద్‌నగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 21 ) : ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్న కార్మికుడిని పట్టిం చుకోరా అంటూ ఎలికట్ట గ్రామస్థులు పరిశ్రమ ఎదుట ఆందోళనకు దిగారు. మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామ శివారులోని మహీ గ్రానైట్స్ పరిశ్రమలో ఎలికట్ట గ్రామానికి చెందిన లింగం యాదవ్ మూడు ఏండ్లుగా అక్కడ పనిచేస్తున్నాడు. అయితే లింగంకి పరిశ్రమలో వెలువడే కెమికల్, గ్రానైట్ పౌడర్ కారణంగా ఊపిరితిత్తుల సమస్య ఏర్పడిందని గత ఏడాది పాటు ఆస్పత్రిలో వైద్యం చేసుకుంటున్నాడు అని కాని అతని ఆర్థిక పరిస్థితులు ఇబ్బంది కరంగా మారాయని హెల్త్ కార్డు నుంచి కేవలం రెండు లక్షల వైద్య సాయం అందిందని మెరుగైన వైద్యం అందాలంటే లక్షల్లో ఖర్చు అవుతుందని, పరిశ్రమ నుంచి కనీసం ఈఎస్ఐ, పీఎఫ్ లాంటి సౌకర్యం కూడ లేదంటూ కుటుంబ సభ్యులు పరిశ్రమ యాజమాన్యం నుంచి సాయం కోసం అర్థిస్తున్నా పట్టించుకోవడం లేదంటూ ఆదివారం పరిశ్రమ ఎదుట ఆందోళనకు దిగారు. గ్రామస్థుల మద్దతుతో కుటుంబ సభ్యులు పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిని నిరశిస్తూ పరిశ్రమ ఎదుట బైఠాయించారు. పరిశ్రమలో పనిచేసే కార్మికులకు కనీస సౌకార్యలు కల్పించరా అంటూ నినదించారు. ప్రాణాపాయ పరిస్థితుల్లో చికిత్స పొందుతున్న లింగంకు యాజమాన్యం అండగా ఉండాలని, వైద్య ఖర్చులు భరించి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రెక్కాడితే కాని డొక్కాడని నిరుపేద కుటుంబానికి న్యాయం చేయాలని లేదంటే నిరసన కార్యక్రామాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.


పరిశ్రమ ఎదుదట గ్రామస్థుల ఆందోళన

## కమ్మ సేవా సమితి నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పీఏసీ చైర్మన్ అరికపూడి గాంధీ...




ఫరూఖ్‌నగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 21 ) : షాద్‌నగర్ నియోజకవర్గ కమ్మ సేవ సమితి నూతన క్యాలెండర్‌ను అసెంబ్లీ ప్రజా పద్దుల కమిటీ (పీఏసీ) చైర్మన్ అరికపూడీ గాంధీ అవిష్కరించారు. ఆదివారం షాద్‌నగర్ పట్టణంలో సంఘం సమావేశ హాల్లో నియోజకవర్గ అధ్యక్షుడు పాతూరి వెంట్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా అరికపూడీ గాంధీ, కమ్మ సేవా సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చలసాని వెంకటేశ్వర్‌రావు, కోశాధికారి నాగభూషణం తదితరులు హాజరై 2026క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ నూతన ఒరవడికతో ముందుకు సాగుదామని, గత ప్రభుత్వం సంఘానికి ఇచ్చిన 5 ఎకరాల భూమికి సంభందించిన న్యామ సమస్యలను పరిష్కరించుకుందామని, సంఘం అభివృద్ధికి పాటు పడదామని, త్వరలో దాతల సహకారంతో కొత్త భవనాన్ని నిర్మించుకుందామని తెలిపారు. సంఘం కుటుంబ సభ్యులకు అండగా ఉండి వారి అభివృద్ధికి పాటుపడదామని ఐక్యంగా ఉందామని, గత పదేండ్లుగా షాద్‌నగర్‌లో వనభోజనాలు, క్యాలెండర్ అవిష్కరణ కార్యక్రమాలల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కార్పోరేటర్ శ్రీనివాసరావు, నియోజకవర్గ కమ్మ సంఘం ప్రధాన కార్యదర్శి పినపాక ప్రభాకర్‌రావు, నాయకులు ఏరయ్య, వసంతరావు, నాగేశ్వరరావు,మల్లేశ్వర్‌రావు, శ్రీనివాసరావు, ములీధరరావు, రామసుబ్బారావు, హరికృష్ణ, అనిల్, హరి తదితరులు పాల్గొన్నారు.

## వరి కొయ్యల కాల్చివేతపై అవగాహన ఏది?

- అవగాహన లేమితో కాల్చుతున్న రైతులు
- రైతులకు అవగాహన కల్పించడంలో వ్యవసాయాధికారుల విఫలం




మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 21) : మండలంలో రైతులు వరి పొలాలోనే వరి కొయ్యలు కాల్చివేస్తున్నారు. అవగాహన లేక రైతులు వరికొయ్యలతో పాటు గడ్డిని కూడా కాల్చి వేస్తున్నారు. కాల్చడం వలన కలిగే నష్టాలను రైతులకు వివరించడంలో వ్యవసాయాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వానాకాలం సాగు కోసం చాలమంది రైతులు వరికొయ్యలను కాల్చి వేస్తున్నారు. వీటిని అలాగే ఉంచితే మడులకు నీరు పెట్టగానే అవి తిరిగి పెరుగుతాయని, దీనివల్ల కొత్తగా వేసే పంటకు నష్టం కలుగుతుందని వ్యవసాయాధికారులు అవగాహన కల్పించడం లేదని రైతులు పేర్కొంటున్నారు. వరి పంటను కోసిన తర్వాత మిగిలిన వరి కొయ్యలను పశు సంపద ఉన్నవారు దానిని కోసి కుప్పగా వేసుకుంటున్నారు. కొంతమంది మాత్రం వాటిని పొలంలోనే వదిలేస్తున్నారు. తర్వాత సీజన్‌లో పంటలను సాగు చేసేందుకు అంతకుముందు వదిలేసిన వరి కొయ్యలను , గడ్డిని నిప్పు పెట్టి కాల్చివేస్తున్నారు. కానీ, ఇలా చేయడం వల్ల నష్టం జరుగుతుందని రైతులకు తెలియడం లేదు. మండలంలోని వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించడంలో విఫలం అవుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

## అర్ధరాత్రి రోడ్లపై తిరుగుతే చర్యలు తప్పవు

### బాలాపూర్ పోలీసుల హెచ్చరిక






జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 21):అర్ధరాత్రి సమయంలో ప్రజలు రోడ్లపై తిరిగితే కఠిన చర్యలు తప్పవని బాలాపూర్ ఇన్స్పెక్టర్ ఎం సుధాకర్ హెచ్చరించారు. అత్యవసరమైతే తప్ప అర్ధరాత్రి వేళ బయటకు రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాచకొండ కమిషనర్ జి సుధీర్ బాబు ఆదేశాల మేరకు, డిసిపి మహేశ్వరం నారాయణరెడ్డి ఆధ్వర్యంలో, ఏసీపి జానకి రెడ్డి పర్యవేక్షణలో వరుస హత్యల నేపథ్యంలో శనివారం రాత్రి బాలాపూర్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో 40 మంది పోలీస్ సిబ్బందితో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సుధాకర్ మాట్లాడుతూ. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాలలో విస్తృతంగా పెట్రోలింగ్ చేపట్టామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు, అర్ధరాత్రి సమయాలలో ఆకతాయిలు ప్రజలను ఇబ్బందులు పెట్టె సూచనలు ఉన్నాయని, అలాగే నేరాలు, అల్లర్లు జరగకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప అర్ధరాత్రి వేళలో బయటికి రావద్దని విజ్ఞప్తి చేశారు. రోడ్లపై, వీధులలో ఎవరైనా అనుమానితులు కనిపిస్తే డైల్ 100కు, లేదా సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని అన్నారు. అనుమానితులపై ప్రత్యేక నిఘా ఉంచుతామని, భద్రత మరింత కట్టుదిట్టం చేశామని ఆయన వెల్లడించారు. ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, వారు చెడు అలవాట్లకు బానిసగా మారకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, తల్లిదండ్రుల పిల్లలకు ఏదైనా కౌన్సెలింగ్ అవసరం అయితే లోకల్ పోలింగ్ స్టేషన్ లో సంప్రదించగలరని సూచించారు. వ్యాపార సంస్థలు నిర్దేశించిన సమయంలో రాత్రివేళలో షాపులు మూసివేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులకు సహకారం అందించాలని కోరారు.

**సూర్య**

**7**

సోమవారం

22 డిసెంబర్ 2025

# నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారాలకు ముస్తాబవుతున్న గ్రామపంచాయతీ కార్యాలయాలు

శంకరపల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 21) సోమవారం రోజున గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల ప్రమాణ స్వీకారాలకు గ్రామపంచాయతీ కార్యాలయాలు ముస్తాబవుతున్నాయి. మండలంలోని 24 గ్రామపంచాయతీలలో ఆయా గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారాలకు సిద్ధమవుతున్నారు. గత రెండు రోజుల నుండి గ్రామపంచాయతీ కార్యాలయాలలో నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారాల కోసం కోసం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం రోజున కొన్ని గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులు పెద్ద ఎత్తున ర్యాలీలతో వెళ్లి ఆయా గ్రామ పంచాయతీలలో ప్రమాణస్వీకారం చేయడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

## తుర్కయంజాల్‌లో అధికారుల కనుసన్నుల్లోనే భారీ అక్రమ షెడ్డు నిర్మాణాలు, ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున్న గండి

- తుర్కయంజాల్ సర్కిల్‌లో నిబంధనలకు తూట్లు, అక్రమ నిర్మాణాలతో ప్రభుత్వ ఆధాయానికి భారీగా గండి.
- సర్కిల్ డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసన్నుల్లోనే అనుమతులకు విరుద్ధంగా భారీగా అక్రమ నిర్మాణాలు.
- సంబంధిత అధికారులకు పెద్ద ఎత్తున్న ముడుపులు అందడంతోనే కళ్ళు మూసుకున్న అధికారులు ?







తుర్కయంజాల్ మేజర్న్యూస్(డిసెంబర్21): తుర్కయంజాల్ సర్కిల్ లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించే అక్రమ నిర్మాణాలు టౌన్ ప్లానింగ్ అధికారులకు కాసులు కురిపిస్తున్నాయి.ఎలాంటి నిర్మాణం అయినా ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించకుండా నిర్మించాల్సిందే, అయితే తుర్కయంజాల్ సర్కిల్ పరిధిలోని తొర్రూర్ సైబర్ సిటీ ప్రాంతంతో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు పొందకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కేసి పెద్ద ఎత్తున్న అక్రమ కమర్శియల్ షెడ్డు నిర్మాణం చేపడుతూ ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున్న గండి కొడుతున్నారు.ఇదే విషయమై సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తో పాటు టౌన్ ప్లానింగ్ అధికారులకు పలుమార్లు పిర్యాదులు అందిన తమకేమి పట్టని తీరులో అధికారులు మెలగడంలో ఆంతర్యామేమిటని గుసగుసలు వినిపిస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ సంబంధిత అధికారులకు పెద్ద ఎత్తున్న ముడుపులు అందడంతోనే చర్యలు తీసుకోవడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని స్థానికంగా పల్ విమర్శలు వెలువెత్తుతున్నాయి.తుర్కయంజాల్ సర్కిల్ లో కొంతమంది అక్రమ నిర్మాణాదారులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెల్లర్ల నిర్మాణాలతో పాటు పెద్ద ఎత్తున్న కమర్షియల్ షెడ్డు నిర్మాణం కొనసాగిస్తు నిబంధనలకు పాతర పెడుతున్నారు.తుర్కయంజాల్ సర్కిల్ అవినీతి అక్రమాలకు అడ్డాగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలవైపు కన్నెత్తి చూడకుండా కొంతమంది బడబాబులకు కొమ్ము కాస్తున్నారని, కొందరు వ్యక్తులు తమ పలుకుబడిని ఉపయోగించుకోని ఉన్నతస్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులతో సిఫార్స్ చేయించుకోని ఇష్టారీతిగా యదేచ్చగా పెద్ద ఎత్తున్న అక్రమ షెడ్డు నిర్మాణాలు నిర్మిస్తున్నారు.ఇప్పటికైనా తొర్రూర్ సైబర్ సిటీ లో నిర్మించే భారీ కమర్శియల్ షెడ్డు నిర్మాణం పై తక్షణమే ఉన్నత్తాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## గురుకుల ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

★ఎస్టీ, బిసి, సాధారణ గురుకులాల్లో 5 వ తరగతికి ప్రవేశాలకు ప్రకటన విడుదల

★టి.జి ఎస్.డబ్ల్యూ.ఆర్.ఈ.టి.ఎల్.ఎ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల సైదులు



కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 21): గురుకులంలో 5 వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని టి.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఈ.టి.ఎల్.ఎ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల సైదులు కోరారు. ఎస్సీ, ఎస్టీ, బిసి సాధారణ గురుకులాల్లో 5 వ తరగతిలో ప్రవేశాలకు ప్రకటన విడుదల కావడంతో విద్యార్థులు గమనించాలని సూచించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లా డుతూ....నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే సదుద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలను స్థాపించి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సాంఘిక, గిరిజన, బీసీ, సాధారణ సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో 5వ తరగతిలో ప్రవేశానికి విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారని తెలిపారు. 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు గురుకులాల్లో ఉన్న ఖాళీల భర్తీకి కూడా దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఆసక్తిగల విద్యార్థులు విద్యార్థులు ఆన్లైన్లో రూ.100 ఫీజు చెల్లించి జనవరి 21వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని అధికారులు వెల్లడించారు. ఫిబ్రవరి 22న రాష్ట్రవ్యాప్తంగా రాత పరీక్ష ఉంటుందని ఆ ప్రకటనలో తెలిపారు. వివరాలకు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.టీజీసీఈటీ.సీజీజీ.జీవి.ఇన్ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. 040 23391598, 9491063511, 040 23328266, 24734899 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచి సీటు సాధించిన విద్యార్థులకు ఉచిత భోజనం, వసతి కల్పిస్తారని వీటితోపాటు విద్యార్థులకు కావలసిన దుస్తులు, బెడ్ షీట్లు, ట్రంకు బాక్సులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు కూడా ఉచితంగా అందిస్తారన్నారు. సబ్బులు నూనెలు కొనుక్కోవడం కోసం కాస్మోటిక్ చార్జీల పేరుతో ప్రతి విద్యార్థికి నెలకు 220 కూడా చెల్లిస్తారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకొని ప్రభుత్వ గురుకులాలను బలోపేతం చేయాలని సైదులు పేర్కొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాల అభివృద్ధి

### గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను అభినందించిన కేంద్ర మంత్రి



కందుకూరు,మేజర్ న్యూస్ (డిసెంబరు 21): కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి అన్నారు.

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా కందుకూరు మండలం కొత్తగూడ గ్రామంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు బొక్క నర్సింహ రెడ్డి,
తాజా మాజీ సర్పంచ్ బీజేపీ జిల్లా నాయకులు సాధ మల్లారెడ్డి ల నాయకత్వంలో గ్రామ పెద్దలు ప్రజల ఆశీర్వాదంతో గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన బొక్క సువర్ణ అంజిరెడ్డి, ఉప సర్పంచ్ ముచ్చర్ల రవీందర్, వార్డు సభ్యులు తాళ్ళ బాలేష్ ముదిరాజ్, బొక్క మమత శ్రీకాంత్ రెడ్డి, మెరుగు బాలకిష్టమ్మ, రాయచెట్టు పూజ పరమేశ్, తల్లోజు వెంకట చారి లను
కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, చేవెళ్ళ పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్,బీజేపీ మహేశ్వరం అసెంబ్లీ ఇంచార్జి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ అందేలా శ్రీరాములు యాదవ్ లు
నూతనంగా ఎన్నికైన కొత్తగూడ గ్రామ పంచాయితీ పాలక మండలి సర్పంచ్ వార్డు సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధి కోసం అందరూ సమిష్టి గా పని చేయాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం లో కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం కృషి చేస్తుంది అన్నారు..
ఈ కార్యక్రమంలో
బీజేపీ మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి,
బీజేపీ జిల్లా నాయకులు బొక్క సత్యనారాయణ రెడ్డి, బొక్క సురేందర్ రెడ్డి, సామ సురేందర్ రెడ్డి,బీజేపీ గ్రామ బూత్ కమిటీ ల అధ్యక్షులు, సభ్యులు, ఎలిమినేటి వినోద్ గౌడ్, పి. చెన్న కృష్ణ, ఎలిమినేటి కృష్ణ గౌడ్,మెరుగు సాయి కిరణ్,బీజేపీ నాయకులు బొక్క పరశురామ్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు మర్రి శేఖర్ రెడ్డి, సామ అరవింద్ రెడ్డి, మర్రి సుఖేందర్ రెడ్డి, బొక్క సతీష్ రెడ్డి, బొక్క భార్గవ్ రెడ్డి, యువ మోర్చా నాయకులు ముద్దం ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుకా రాజరాజేశ్వరి పీఠం ఆధ్వర్యంలో జరిగే మహారుద్ర సహిత సహస్రచండీ మహాయాగం ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( డిసెంబర్ 21) :తుర్కయంజాల్ సర్కిల్ పరిధి రాగన్నగూడలో జనవరి 28 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు శ్రీ రేణుకా రాజరాజేశ్వరి పీఠం ఆధ్వర్యంలో మెళ్లూరి నవీన్ శర్మ నిర్వహణలో జరిగే మహారుద్ర సహిత సహస్రచండీ మహాయాగం సందర్భంగా ఆదివారం రాగన్నగూడ కరెంట్ సబ్‌స్టేషన్ ఎదురుగా ఉన్న ఓపెన్ గ్రౌండ్ యాగం స్థలంలో స్థానిక పూజారులు యాంజాల శ్రీనివాస్ శర్మ చేతుల మీదుగా ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు.యాగానికి సంబంధించిన పల్ ఏర్పాట్లను స్థానికులతో కలిసి నవీన్ శర్మ పరిశీలించారు.ఈ సందర్భంగా నవీన్ శర్మ మాట్లాడుతూ ఈ యాగానికి సంబంధించిన కార్యక్రమాలన్నీ పుష్పగిరి శంకరాచార్య స్వామి పర్యవేక్షణలో కొనసాగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో మొద్దు లచ్చిరెడ్డి, రవీందర్ రెడ్డి, సామ సంజీవ రెడ్డి, ఎలిమినేటి నర్సింహా రెడ్డి, కోశికె ఐలయ్య, కుంట గోపాల్ రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, దోసాడ జంగారెడ్డి, పన్నాల సురేందర్ రెడ్డి, గుత్తా మహేందర్ రెడ్డి, చెరుకు రఘునాథ్ గౌడ్, మధు సుధన్, ఎల్మటి జయేందర్ రెడ్డి, దోసడ జనర్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లారీ బైక్ ఢీ... వ్యక్తి మృతి...



ఫరూఖ్‌నగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 21 ) :లారీ బైక్ ఢీ కొట్టిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన షాద్‌నగర్ పట్టణ కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలో పాత జాతీయ రహదారిపై గల వెంకటేశ్వర సినిమా హాల్ ఎదుట బైక్ లారీ ఢీ కొనడంతో బైక్ పై ఉన్న వ్యక్తి లారీ టైర్ల క్రిద పడి అక్కడికక్కడే మృ తి చెందాడు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలో ఇష్టానుసారం అక్రమ షెడ్ల నిర్మాణాలు

**టౌన్ ప్లానింగ్ అధికారుల జాడ ఎక్కడ...?** **చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారులు.....**

శంకరపల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 21)శంకరపల్లి పట్టణ కేంద్రంలో ఎక్కడపడితే అక్కడ ఇష్టానుసారం ప్రధాన రోడ్ల పైన షెడ్ల నిర్మాణం జరుగుతున్న మున్సిపల్ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. రోజు వాహన రాకపోకలతో రద్దీగా ఉండే హైదరాబాద్ రోడ్డులో డ్రైనేజ్ పైన ఇష్టానుసారం షెడ్లు నిర్మిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. రోడ్లపైనే అక్రమ షెడ్ల నిర్మాణం జరుగుతున్న వారి స్వలాభాల కోసం టౌన్ ప్లానింగ్ అధికారుల అండదండలతో కొందరు అక్రమ షెడ్ల నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. హైదరాబాద్ రోడ్డులో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ పక్కన కాలువ పైనే అక్రమ షెడ్డు నిర్మాణం జరిగిన మున్సిపల్ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ నిర్మాణాలను తొలగించవలసిందిగా పలువురు అభిప్రాయపడుతున్నారు.

పర్మిషన్లు లేకుండా అక్రమ నిర్మాణాలు జరిపితే కఠిన చర్యలు తప్పవు.......
మున్సిపల్ కమిషనర్ యోగేష్.....

ఎక్కడైనా సరే మున్సిపల్ పరిధిలో పర్మిషన్లు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ యోగేష్ అన్నారు. అక్రమ నిర్మాణాల ఎక్కడ జరిగిన తమ దృష్టికి వస్తే వాటిని వెంటనే తొలగిస్తామని తెలిపారు. ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు చేపడితే తమ దృష్టికి తీసుకురావాల్సిందిగా ఆయన ప్రజలను కోరారు.



# కొత్త సర్పంచ్‌లకు సవాల్‌గా మారనున్న పాలన

- రెండేళ్ల తర్వాత పంచాయతీల్లో స్థానిక పాలన
- ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న పంచాయతీలు
- 15వ ఆర్థిక సంఘం నిధులు, ప్రభుత్వ సహకారంపైనే ఆశలు
- నేడు పంచాయతీల్లో కొత్త పాలకవర్గాల ప్రమాణస్వీకారం




కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 21): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు పంచాయతీల్లో సమస్యలు సవాల్‌గా మారనున్నాయి. కొడంగల్ నియోజకవర్గంలోని బొంరాస్‌పేట్, దౌల్తాబాద్, దుద్యాల్, కొడంగల్ మండలాల్లో మొత్తం 113 పంచాయతీలకు తొలి విడతలో ఎన్నికలు జరిగాయి. సోమవారం అన్నీ పంచాయతీల్లో పాలకవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేయనున్నారు. రెండేళ్లుగా పాలకవర్గం లేకపోవడంతో ప్రత్యేకాధికారుల పాలనలో పంచాయతీలు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. ప్రధానంగా సిబ్బంది వేతనాలతో పాటు ట్రాక్టర్ నిర్వాహణ, కరెంట్ బకాయిలు సర్పంచ్‌లకు ఆర్థిక సవాళ్లను విసరనున్నాయి. అదే విధంగా కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యులను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాల్సిన పరిస్థితి. ఇక రాష్ట్ర ప్రభుత్వ సహకారం, 15వ ఆర్థిక సంఘం నిధులపైనే కొత్త సర్పంచ్‌లకు కోటి ఆశలు ఉన్నాయి. మరో వైపు గ్రామాల అభివృద్ధి కోసం జేబుల నుంచి పెట్టుబడి పెట్టిన పంచాయతీ కార్యదర్శులు తమకు బిల్లులు వచ్చేనా అనే ఆందోళనతో ఉన్నారు.

కొత్త సర్పంచ్‌లకు సవాళ్లు

ఎన్నో ఆశలతో సర్పంచ్ పదవీని గెలుచుకున్న వారికి పంచాయతీల్లో సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. గత రెండేళ్లుగా పాలకవర్గం లేకపోవడంతో పంచాయతీలకు రావాల్సిన నిధులకు బ్రేక్ పడింది. దీంతో పల్లెలు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయి. కొనుగోలు చేసిన చెత్త ట్రాక్టర్‌లో కనీసం డీజిల్ పోయించుకోలేని దుస్థితికి ఆర్థిక పరిస్థితి చేరింది. దీంతో పాటు సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీల ఏర్పాటు, విద్యుత్ దీపాలు, పారిశుధ్యం నిర్వాహణ లాంటి పనులతో పాటు ట్రాక్టర్ ఈఎంఐ చెల్లింపులు, పల్లె ప్రకృతివనాలు, డంపింగ్ యార్డులు, కరెంట్ బిల్లులు, సిబ్బంది వేతనాలు, తాగునీటి సరఫరా, కరెంట్ మోటార్ మరమ్మత్తులు తదితర సమస్యలన్నీ కొత్త సర్పంచ్‌లకు సవాల్‌గా మారనున్నాయి. పారిశుధ్యం నిర్వాహణ సరిగా లేకపోవడంతో గ్రామాల్లో వ్యాధులు విజృంభిస్తున్నాయి. అదే విధంగా పంచాయతీల్లో లక్షలాది రూపాయల పన్నులు వసూలు చేయాల్సి ఉంది. ప్రత్యేక అధికారులు పన్నుల వసూళ్లకు వెళితే ప్రజల నుంచి స్పందన కరువైంది. తండాలు, చిన్న పంచాయతీల్లో అయితే సిబ్బందికి వేతనాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో కొత్త పాలకవర్గాలే పన్నులు వసూలు చేయాల్సి ఉంది. చెత్త ట్రాక్టర్‌లో డీజిల్ కూడా కార్యదర్శులే పోయించాల్సి వచ్చింది. కొన్ని పంచాయతీల్లో అయితే ట్రాక్టర్ ఈఎంఐలు రెండేళ్లుగా చెల్లించడం లేదు. దీంతో వీటిపై బ్యాంకులు అదనపు వడ్డీలు వేస్తుండటంతో పంచాయతీలకు అదనపు భారంగా మారనుంది. ఇలాంటి సమస్యలు కొత్త సర్పంచ్‌లకు స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్నాయి.

15వ ఆర్థిక సంఘం నిధులపై ఆశలు

గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులే పెద్ద దిక్కుగా మారాయి. రెండేళ్లుగా పంచాయతీలకు పాలక వర్గాలు లేకపోవడంతో 15వ ఆర్థిక సంఘం నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయడం లేదు. ప్రతీ గ్రామానికి జనాభా దామాషా ప్రకారం ఒక్కొక్కరికి రూ.900-1400 చొప్పున నిధులు రానున్నాయి. 2024-2025, 2025-2026 రెండు ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధులు పల్లెలకు రావాల్సి ఉంది. ఈ లెక్కన పంచాయతీలకు రెండేళ్లకు సంబంధించి రూ.54 లక్షల వరకు 3 వేల జనాభా ఉన్న గ్రామాలకు నిధులు రానున్నాయి. పంచాయతీలో ఉన్న జనాభా ఆధారంగా నిధులు వస్తుండటంతో రూ.5 లక్షల నుంచి రూ.కోటి వరకు కూడా నిధులు వచ్చే అవకాశం ఉంది. 2026 మార్చి 31 నాటికి 15వ ఆర్థిక సంఘం గడువు ముగిసిపోనుంది. ఈ నేపథ్యంలో కొత్త పాలకవర్గాలకు రెండేళ్ల నిధులు రావాల్సి ఉంది. అంటే రెండింతల నిధులు వచ్చే అవకాశం ఉండటంతో పల్లెల్లో పేరుకొపోయిన సమస్యల పరిష్కారం దొరుకుతుందనే ఆశతో సర్పంచ్‌లు ఉన్నారు. 15వ ఆర్థిక సంఘం కేంద్రం నుంచి ఎన్ని నిధులు ఇస్తే రాష్ట్ర ఆర్థిక సంఘం ద్వారా అన్ని నిధులు విడుదల చేయాల్సి ఉంటుంది. మొత్తంగా కేంద్రం విడుదల చేసే 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటు ఎస్ఎఫ్‌సీ నిధులు వస్తేనే పల్లెల్లో కొత్త వెలుగులు వస్తాయనే ఆశతో సర్పంచ్‌లు ఉన్నారు.

ఎన్నికల లెక్కలు చెప్పాలిందే

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులతో పాటు ఓడిపోయిన వారు కూడా ఎన్నికల ఖర్చులను 45 రోజుల్లో చెప్పాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. నిబంధనల ప్రకారం 5వేల లోపు జనాభా ఉన్న గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి ఖర్చు రూ.1.50 లక్షలు, వార్డు సభ్యుడి ఖర్చు రూ.30వేలుగా ఎన్నికల సంఘం నిర్ణయించింది. అదే విధంగా 5వేలకు మించి జనాభా ఉన్న గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థి ఖర్చు రూ.2.50 లక్షలు వార్డు సభ్యుడి ఖర్చు రూ.50వేలుగా నిర్ణయించారు. తొలి విడత ఎన్నికలు పూర్తయిన అభ్యర్థులు జనవరి 24వ తేది లోపు, రెండో విడత ఎన్నికలు పూర్తయిన అభ్యర్థులు 27వ తేది లోపు, మూడో విడత ఎన్నికలు పూర్తయిన అభ్యర్థులు జనవరి 30వ తేదిలోపు ఎన్నికల ఖర్చులను సంబంధిత ఎంపీడీవోలకు అందించాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. అభ్యర్థులు అందించిన ఎన్నికల ఖర్చు వివరాలను పరిశీలించిన ఎంపీడీవోలు టీఈపోల్ వెబ్‌లో అప్‌లోడ్ చేయనున్నారు. తప్పుడు సమాచారం ఇచ్చిన వారు 2018లోని సెక్షన్ 23 ప్రకారం పదవీని కోల్పోవడంతో పాటు వచ్చే మూడేళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం ఉండదు.

నేడు పంచాయతీల్లో కొత్త పాలకవర్గాలు

గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు, వార్డు సభ్యులు సోమవారం ప్రమాణస్వీకారం చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఎన్నికల అధికారి నుంచి సర్పంచ్, వార్డు సభ్యులుగా ఎన్నికైనట్లు నియామక పత్రాలు తీసుకున్నప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్‌లందరూ సోమవారం ఉదయం 10:30 గంటలకు ప్రమాణస్వీకారం చేసేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. కొడంగల్ నియోజకవర్గంలోని 113 పంచాయతీల్లో సోమవారం కొత్త పాలకవర్గాలు కొలువుదీరనున్నాయి.

# నేడు కొలువుదీరనున్న కొత్త పాలకవర్గం

**నేడే తొలి సమావేశం** **నిధుల ఇక్కట్లు తీరేనా..** **కొత్త సర్పంచ్‌లపై కోటి ఆశలు**




మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 21) : గ్రామ పంచాయతీ పోరులో విజయం సాధించిన సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు నేడు పాలకవర్గం పదవులు చేపట్టనున్నారు. మొదటగా ఈనెల 20న పాలక వర్గాలు ప్రమాణం చేసేందుకు ప్రభుత్వం తేది నిర్ణయించింది. కానీ.. ముహూర్తాలు మంచిగా లేవని వచ్చిన ఫిర్యాదుల మేరకు ప్రభుత్వం ఈ నెల 22న ప్రమాణ స్వీకారానికి ముహూర్తం నిర్ణయించింది. నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యుల పాలన నేటి నుంచి ప్రారంభం కానుంది.

గత సర్పంచ్‌ల పదవీ కాలం రెండేళ్ల క్రితమే ముగిసిన అనేక కారణాలతో సర్పంచ్ ఎన్నికలు వాయిదా పడుతూ వచ్చాయి. దీంతో పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగిన విషయం విధితమే. దీంతో ప్రత్యేకాధికారులు అందుబాటులో లేకపోవడంతో గ్రామాల్లో సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక రెండేండ్లుగా పల్లె ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. ఎట్టకేలకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాల్సిందేనని హైకోర్టు అనేక సార్లు మొట్టికాయలు వేయడంతో ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువరించడం, వెనువెంటనే మూడు విడతల్లో ఎన్నికలు జరిగే ప్రక్రియ పూర్తి చేయడం చకచకా జరిగిపోయింది. గ్రామాల్లో పంచాయతీ పగ్గాలు చేపట్టి నేటి నుంచి కొత్త పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం పాలన సాగించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. చట్ట ప్రకారం నెలకోసారి పాలక వర్గాలు భేటి కావాల్సి ఉంటుంది. మండల వ్యాప్తంగా 23 గ్రామపంచాయతీలలో ఉన్నాయి.

★ మండలంలో బలబలాలు ఇవే..

పంచాయతీ ఎన్నికల్లో పార్టీ గుర్తుపై పోటీ చేయకున్నా .. గెలిచిన అభ్యర్థులు ప్రధాన పార్టీల మద్దతుదారులే కావడంతో రాజకీయ రంగు సర్పంచ్‌లకు అంటుకుంది. మండలంలో 23 స్థానాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు 10 సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకున్నారు. బీఆర్ఎస్ మద్దతుదారులు 08 , సీపీఎం 03, బీజేపీ 02 మంది విజయం సాధించారు.

★నిధుల ఇక్కట్లు తీరేనా...?

గ్రామపంచాయతీలకు రెండేళ్లుగా నిధుల కొరత వేధిస్తోంది. పంచాయతీలలో నిధులు లేక పారిశుద్ధ్యం, తక్షణ అవసరాలు, వీధి లైట్లు, భూగర్భ డ్రైనేజీ, పచ్చదనం వంటి ప్రాథమిక అంశాలు జీపీ కార్మికుల వేతనాలు సకాలంలో చెల్లించలేక , నిధులు రాక పంచాయతీ కార్యదర్శులకు గ్రామాల్లో పాలన తలకుమించిన భారంగా మారింది. ఉపాధి హామీ పనులను సమర్థవంతంగా నిర్వహిస్తూనే ఇతరత్రా ప్రభుత్వ కార్యక్రమాలను కార్యదర్శులు నిర్వహించడం అనేక పాట్లు పడ్డారు. ఖజానా మొత్తం ఖాళీ కావడంతో కొత్తగా గెలిచిన సర్పంచ్‌లు మొదటగా సొంత ఖర్చులను వినియోగించాల్సిన అవసరం ఉంది. గత రెండు ఏళ్లుగా ఆర్థిక సంఘం నిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఇతర నిధుల విడుదలకు నోచుకోకపోవడంతో పల్లెలో పాలన పడకేసింది. త్వరలోనే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించే ఆలోచనలు వస్తుండటంతో మళ్లీ నిధుల ఇక్కట్లు తప్పేట్లు లేవు. ఒక వేళ ప్రభుత్వం నిధులు విడుదల చేస్తే సంక్రాంతి లోపు చేయాలి లేదంటే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికిప్పుడు ప్రభుత్వం పంచాయతీలకు నిధులు విడుదలయ్యేలా కన్పించడం లేదు. దీంతో కొత్త పాలక వర్గాలకు గ్రామాల్లో సమస్యలను ఎలా తీర్చాలో తెలియని పరిస్థితి నెలకొంది. కొత్త పంచాయతీరాజ్ చట్టానికి అనుగుణంగా నిధులను సమకూర్చి గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ఏ మేరకు చర్యలు చేపట్టనుందో వేచి చూడాలి.

## జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వద్ద సిరిమల్లె శారీస్ షోరూమ్‌ను ప్రారంభించిన హీరోయిన్ సమంత

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: టాలీవుడ్ స్టార్, పాన్ ఇండియా నటి సమంత రుత్ ప్రభు ఆదివారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వద్ద సిరిమల్లె శారీస్ కొత్త షోరూమ్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ఫ్యాషన్ ప్రియులు, సినీ ప్రముఖులు, మీడియా ప్రతినిధులు సమంత అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సమంత రూత్ ప్రభు చీరలు ప్రతి అమ్మాయికి మంచి స్నేహితురాలు వంటివి శారీ కలెక్షన్లను చాలా బాగున్నాయి ఇక్కడ అని తెలిపారు భారతీయ హస్తకళలు మరియు చేనేత శారీల ప్రాధాన్యతను ఆమె వివరించారు భారతదేశపు సంపన్న సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని తెలిపారు. సిరిమల్లె శారీస్ వ్యవస్థాపకురాలు సౌజన్య మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ షోరూమ్ ప్రారంభం తమ బ్రాండ్ విస్తరణలో ఒక ముఖ్యమైన మైలురాయిగా పేర్కొన్నారు. నాణ్యత, నమ్మకం, వినియోగదారుల సంతృప్తి పట్ల తమ నిబద్ధత కొనసాగుతుందని, అలాగే దేశవ్యాప్తంగా ఉన్న చేనేత కార్మికులు మరియు సంప్రదాయ నెయ్యుల్ని ప్రోత్సహిస్తామని తెలిపారు. ఇక్కడ అందుబాటులో ఉండే ప్రతి కలెక్షన్స్ కస్టమర్ అభిరుచి మేరకు మేము తయారు చేయిస్తాము అన్నారు.

# నిరుపేదలకు వరంలా ఐక్యతా ఫౌండేషన్ సేవలు

▶▶ కంటుచూపుతో బాదపడుతున్న పేదలకు వేల రూపాయల విలువైన అత్యాధునిక వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్న సుంకిరెడ్డి అభినంధనీయులు ▶▶ మాడ్గులలో ఐక్యతా ఫౌండేషన్ ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ప్రారంభించిన అభ్యుధయ భారత్ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ సూధిని మనోహర్‌రెడ్డి, ఐక్యతా ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డిలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 21): మానవ సేవే మాధవ సేవ అని భావించి కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా పేదల అభ్యున్నతికి ఐక్యతా ఫౌండేషన్ ద్వారా ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి చేస్తున్న సేవలు నిరుపేదల పాలిట వరంగా మారాయని అభ్యుధయ భారత్ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ సూధిని మనోహర్‌రెడ్డి కొనియాడారు. ఐక్యతా ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో దేవాలయాల నిర్మాణాలు, విద్యాభివృద్ధికి, నిరుద్యోగులకు ఉపాధి కల్పనతో పాటు కంటిచూపు సమస్యలతో బాదపడుతున్న పేదలకు ఉచిత కంటివైద్య శిబిరాలు, మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్న సుంకిరెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా గుర్తుంటారని మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. మాడ్గుల మండల కేంద్రంలోని వాసవీ ఫంక్షన్‌హాల్లో ఆదివారం నుండి ఈనెల 29వరకు ఐక్యతా ఫౌండేషన్, చెన్నై శంకరా నేత్రాలయ వారిచే నిర్వహించనున్న 4వ ఉచిత కంటివైద్య శిబిరాన్ని ఐక్యతా ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాడ్గుల నూతన సర్పంచ్‌గా ఎన్నికైన ముదెంటి రజితదేవయ్యగౌడ్, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, మాజీ ఎంపిటిసి ముదెంటి దేవయ్యగౌడ్, మాజీ ఉపసర్పంచ్, నూతనంగా ఎన్నికైన 10వ వార్డుసభ్యులు అన్నెపాక (మిద్దె) రాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మసున విష్ణునేత తదితరులతో కలిసి మనోహర్‌రెడ్డి ప్రారంభించారు.



ఈసందర్భంగా సూధిని మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు ఉచితంగా కంటి వైద్య సేవలు అందించడం అత్యంత అభినందనీయమన్నారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని, ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఖరీదైన వైద్యానికి దూరంగా ఉన్నవారికి ఐక్యతా ఫౌండేషన్ సేవలు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్పొరేట్, ప్రైవేటు ఆసుపత్రుల్లో వేల రూపాయల విలువతో కూడుకున్న కంటి పరీక్షలతో పాటు, కంటి శుక్లాల ఆపరేషన్లు సుంకిరెడ్డి తన ఫౌండేషన్ ద్వారా ఉచితంగా చేయడం నిస్వార్థ సేవలకు నిదర్శనమన్నారు.అంతేగాకుండ అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు కూడా అందజేస్తున్నారని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తన ఫౌండేషన్ ద్వారా ఇప్పటికేవెల్దండ,ఆమనగల్,కల్వకుర్తి మండలాలలో విజయవంతంగా ఉచిత కంటి వైద్య శిభిరాలు నిర్వహించి ఎంతోమంది నిరుపేదలకు విజయవంతంగా కంటి చూపును అందించారని మనోహర్‌రెడ్డి కొనియాడారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 200 మందికి పైగా పేదలకు శంకరా నేత్రాలయ వైద్యబృందం ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాడ్గుల గ్రామ నూతన సర్పంచ్ ముదెంటి రజిత దేవయ్య గౌడ్, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్, ఐక్యతా ఫౌండేషన్ మండల ఇంచార్జ్ జైపాల్‌రెడ్డి, సభ్యులు నాగిళ్ళ శివ, ఎరుకలి శివ తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేకాధికారుల పాలనకు సెలవు.. ప్రజాప్రతినిధుల కొలువు

▶▶ నేడు మండలంలోని 33 గ్రామపంచాయతిలలో కొలువుదీరనున్న సర్పంచ్, పాలకవర్గం ▶▶ పాలకవర్గ పదవీ ప్రమాణస్వీకారోత్సవాలకు ముస్తాబైన గ్రామపంచాయతీలు




మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 21): మాడ్గుల మండలంలోని 34 గ్రామపంచాయతిలకు గాను నర్సంపల్లి జి.పి మినహా ఈనెల 17న ఎన్నికలు జరిగిన 30 గ్రామపంచాయతిలతో పాటు ఏకగ్రీవ గ్రామపంచాయతిలుగా ఏర్పాటుకాబడ్డ మూడు జి.పిలలో నూతన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్, వార్డుసభ్యులు సోమవారం పదవీ ప్రమాణస్వీకారం చేయనున్నారు. గత రెండేళ్ళ కాలంగా ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న ఈ గ్రామపంచాయతిలలో ఒకవైపు పర్యవేక్షణ కొరవడి మరోవైపు గ్రామాల అభివృద్ధికి నిధుల కొరతతో ఇప్పటికే గ్రామాలు, తాండాలలో అనేక సమస్యలు తిష్టవేయగా నూతనంగా గెలుపొందిన సర్పంచ్‌లు, పాలకవర్గసభ్యులంతా పదవీ బాధ్యతలు చేపట్టడంతో ప్రత్యేకాధికారుల ముగిసి ప్రజాప్రతినిధుల పాలన కొనసాగనుంది. ఈ నేపధ్యంలో మండలంలోని ఆయా గ్రామపంచాయతిలు ఇప్పటికే కొత్త హంగులు సంతరించుకొన్నాయి. సోమవారం ఉదయం 10-45 గంటలకు మండలంలోని 33 గ్రామపంచాయతిలలో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు నూతన పాలకవర్గాలతో పదవీ ప్రమాణస్వీకారం చేయించనున్నారు. దీంతో ఇప్పటికే గ్రామాలలో సందడి వాతావరణం నెలకొని సామాజిక మాధ్యమాల్లో ఆయా పాలకవర్గసభ్యులకు శుభాకాంక్షలు తెలుపడం వంటివి హోరెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా కేవలం సర్పంచ్ సాబ్ అనిపించుకునేందుకు లక్షల రూపాయలు ఖర్చుచేసి ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన ప్రజాప్రతినిధులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నిధులు సకాలంలో అందకపోతే ఇటు ప్రజాసమస్యలు పరిష్కరించలేక, అటు తమ పదవులకు రాజీనామాలు చేయలేక తలలు పట్టుకోవడం తప్పదేమోనన్న బెంగ నూతన పాలకవర్గ సభ్యుల్లో కొందరిని వేదిస్తున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా గ త రెండేళ్ళ కాలంగా ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగిన గ్రామపంచాయతీలకు ఎట్టకేళకు పాలకవర్గం కొలువుదీరుతుండడం స్థానికుల్లో ఆనందాన్ని నింపుతున్నది.

## ఆమనగల్లు లో పేరుకే ప్రధాన రహదారి విస్తరణ

▶▶ యదేచ్ఛగా రోడ్డుపై అక్రమ నిర్మాణాలు

▶▶ రోడ్డుకు అడ్డంగా ఉన్న ఇల్లు కూల్చకపోవడం పై అనుమానాలు

▶▶ మెట్ల నిర్మాణం పేరుతో కబ్జాకు గురవుతున్న డ్రైనేజీ

▶▶ బాల్కనీ ల నిర్మాణం పేరుతో రోడ్డు కబ్జా పట్టించుకోని అధికారుల తీరుపై పట్టణ ప్రజల అసహనం







ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 21) ఆమనగల్లు పట్టణంలో పేరుకే ప్రధాన రహదారి విస్తరణ గా మారిందని యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న పట్టించుకునే నాథుడు లేడని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టణంలోని సంద బావి నుండి సురసముద్రం చెరువు అలుగు వరకు వాహనదారులు, ప్రయాణికుల ఇబ్బందులను తొలగించేందుకు, ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రభుత్వం 37 కోట్ల రూపాయలు మంజూరు చేయగా జూన్ నెలలో ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు విస్తరణ, నిర్మాణం పనులు చేపట్టారని వారు చెప్పారు. విస్తరణలో ఆర్భాటంగా పేదల ఇండ్లు కూల్చి రోడ్డుకు అడ్డంగా ఉన్న కొందరి పెద్దల ఇండ్లు కూల్చి వేయకుండ విస్తరణ చేపట్టి రోడ్డు నిర్మాణం చేశారని వారు ఆరోపించారు. ఇదే అదనుగా భావించిన కొందరు కూల్చిన ఇండ్ల యజమానులు రోడ్డు ఇరువైపుల ఉన్న తమ దుకాణాల లోకి వెళ్లేందుకు మెట్ల నిర్మాణం పేరుతో ఇరువైపులా ఉన్న డ్రైనేజీ నీ కబ్జా చేసి అడ్డు అదుపు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని వారు వివరించారు. అదే సమయంలో కూల్చివేసిన ఇళ్లకు బాల్కనీ నిర్మాణం పేరుతో రోడ్డు పైకి నిర్మాణాలు చేపట్టినట్లు వారు తెలిపారు. విస్తరణలో సురసముద్రం చెరువు అలుగు నీరు ప్రవహించే ప్రాంతంలో రోడ్డుకు అడ్డంగా ఉన్న భవనాన్ని తొలగించక పోవడంతో లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన బ్రిడ్జ్ ప్రైవేట్ వాహనాలకు పార్కింగ్ గా మారి ప్రజాధనం వృధా అయిందని వారు తెలిపారు. రోడ్డు నిర్మాణం పూర్తి చేసిన అధికారులు డివైడర్ ఏర్పాటు చేయడంతో విస్తరణకు ముందు ఉన్న పరిస్థితి తలెత్తిందని వాహనదారులు వాపోతున్నారు. ఫలితంగా విస్తరణ చేసి ఏం లాభం అని వారు ప్రశ్నిస్తున్నారు. అధికారులు విస్తరణ పేరుతో ఆర్భాటంగా ఇల్లు కూల్చివేసిన అనంతరం మరమ్మత్తుల పేరుతో కబ్జాలకు పాల్పడుతున్న వారి నిర్మాణం పనులపై పర్యవేక్షణ లేకపోవడంతో ప్రధాన రహదారి కబ్జాకు గురైందని వారు ఆరోపిస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి రోడ్డు నిర్మించిన ఫలితం లేదని ఈ విషయంపై అధికారులు ఎందుకు స్పందించడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి ఆమనగల్లు పట్టణంలో చేపట్టిన ప్రధాన రహదారి విస్తరణ ను పర్యవేక్షించి రోడ్డుకు అడ్డంగా ఉన్న భవనాలను, అక్రమ నిర్మాణాలను తొలగించి నిర్మాణం చేపట్టి వృధాగా మారిన బ్రిడ్జ్ ను వినియోగంలోకి తేవాలని పట్టణ ప్రజలు, వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.